PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ఆదివారం 09-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 64 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# కేటీఆర్, కిషన్‌రెడ్డి 'బ్యాడ్ బ్రదర్స్': సీఎం రేవంత్

### "హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న వారు ఈ ఇద్దరే...

### జూబ్లీహిల్స్‌లో ఒక్క ఓటు ఇవ్వండి, నగరాన్ని కొత్త రూపంలో చూపిస్తా"

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం పిలుపు



హైదరాబాద్, నవంబర్ 8 : "హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటున్న వారెవరో తెలుసా? అదే కేటీఆర్, కిషన్‌రెడ్డి - ఈ ఇద్దరు 'బ్యాడ్ బ్రదర్స్'. వీళ్ల వల్లే నగర అభివృద్ధి అడుగడుగునా ఆగిపోయింది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి ఒక్క ఓటు వేయండి. నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా. 2004-14 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వంలో, 2014-23 మధ్య బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని పోల్చి ప్రజలు నిర్ణయం తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ఓఆర్ఆర్, విమానాశ్రయం, కృష్ణా-గోదావరి నీరు, నాలెడ్జ్ సెంటర్, ఐటీ, ఫార్మా రంగాల అభివృద్ధి - ఇవన్నీ కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయి. మా ప్రభుత్వం రెండేళ్లలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టింది. కానీ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు లాభం ఏమీ దక్కలేదు" అని అన్నారు.

**"బీఆర్ఎస్ పాలనలో ప్రజలకేం ఒరిగింది?"**

'కేసీఆర్ కుమారుడు సీఎం కావాలని సచివాలయాన్ని కూల్చేశారు. విలాసవంతమైన భవనాలు కట్టుకున్నారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోయింది. ఒక్క ఎకరాకూ నీరు ఇవ్వలేదు. ఐటీఐఆర్ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది, కానీ మోదీ-కేసీఆర్ కలసి రద్దు చేశారు. మెట్రో విస్తరణకు కూడా ప్రయత్నం చేయలేదు. ఎల్‌అండ్‌టీ కంపెనీని కమిషన్ల కోసం బ్లాక్‌మెయిల్ చేశారు" అని సీఎం ఆరోపించారు. హైదరాబాద్‌ను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా

(మిగతా 2వ పేజీలో)



## ఒక మంత్రం... ఒక శక్తి... ఒక స్ఫూర్తి

### వందేమాతరంపై ప్రధాని మోదీ

వందేమాతరం గాయం దేశ విభజనకు బీజం వేసింది" ప్రధాని మోదీ వ్యాఖ్య

వందేమాతరం స్ఫూర్తిని తిరిగి జ్వలింపజేయాలని పిలుపు

150 ఏళ్ల సందర్భంగా దేశవ్యాప్తంగా స్మారకోత్సవాలకు శ్రీకారం

ప్రత్యేక పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల

దుర్గామాతలా మారి దేశ రక్షణ చేయగలం: మోదీ హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 8 : వందేమాతరం... ఒక మంత్రం, ఒక శక్తి, ఒక స్వప్నం, ఒక సంకల్పం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. "ఈ గేయం తరతరాలుగా మనకు స్ఫూర్తిని, దేశభక్తిని అందించింది" అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



## గ్రహణం వీడాలి.. కేసీఆర్ రావాలి: కేటీఆర్

రాష్ట్రానికి, హైదరాబాద్‌కు కాంగ్రెస్ పాలన గ్రహణంలా పట్టిందన్న కేటీఆర్

తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా సాగిందని వెల్లడి

రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం కీర్తి మసకబారిందని విమర్శ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు

(మిగతా 2వ పేజీలో)



## "రేవంత్ అంధుడైనా కావాలి... లేక పిచ్చోడైనా కావాలి": హరీశ్

కేసీఆర్ అభివృద్ధి కనపడకపోతే రేవంత్ ఎర్రగడ్డలో చేర్చాలి అని వ్యంగ్యం

పటాన్‌చెరు కొల్లూరు కేసీఆర్ నగర్ సభలో హరీశ్‌రావు ఘాటైన వ్యాఖ్యలు

కాంగ్రెస్ నేతలు మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రాజకీయంగా ఉపయోగిస్తున్నారు అని ఆరోపణ

రేవంత్ వాగ్దానాలు తాత్కాలిక మోసమని విమర్శ "కల్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్‌ను మేమే ఇచ్చాం"

ముస్లింల మద్దతు కేసీఆర్‌కే కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపు

సంగారెడ్డి, నవంబర్ 7 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిపించకపోతే ఆయన అంధుడే,

(మిగతా 2వ పేజీలో)

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చలు సఫలం

కాలేజీల బంద్ విరమణ

ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి కోమటిరెడ్డి చర్చలతో సానుకూల పరిణామం

నిరసన కార్యక్రమాలు రద్దు





## వికారాబాద్ జిల్లా ఫ్యాక్టరీలో పేలుడు.. ఒకరి మృతి

## వీధి కుక్కల నియంత్రణపై 'సుప్రీం' సీరియస్: రాష్ట్రాలకు కఠిన ఆదేశాలు

రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపై వీధి కుక్కలు-పశువులు రాకుండా చర్యలు

పాఠశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రుల్లో ఎనిమిది వారాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు ఆదేశం

రెండు వారాల్లోగా మున్సిపల్ సిబ్బంది సర్వే పూర్తి చేయాలని ఆదేశం

వీధి కుక్కల స్టెరిలైజేషన్, రీలోకేషన్ తప్పనిసరి

అమలుపై అఫిడవిట్ దాఖలు చేయకపోతే తీవ్ర పరిణామాలు హెచ్చరిక

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వీధి కుక్కల సమస్యపై సుప్రీం కోర్టు గంభీరంగా స్పందించింది. రోడ్లపై, హైవేలపై, ఎక్స్‌ప్రెస్‌వేలపై కుక్కలు, పశువులు తిరగకుండా తగిన చర్యలు వెంటనే చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు స్పష్టంగా పేర్కొంది ః "ప్రజల భద్రతకు భంగం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా రాష్ట్రాలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. దీనిని ప్రతి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ స్వయంగా పర్యవేక్షించాలి" అని పేర్కొంది. సుప్రీం కోర్టు ఈ ఆదేశాల అమలుపై ఎనిమిది వారాల్లోగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని అన్ని రాష్ట్రాలకు సూచించింది. పాఠశాలలు, బస్టాండ్లు,

(మిగతా 2వ పేజీలో)





## విద్య వ్యాపారం కాదు

ప్రైవేట్ కాలేజీలకు సీఎం రేవంత్ కఠిన హెచ్చరిక

విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దు

బ్లాక్‌మెయిల్ చేస్తే ప్రభుత్వం ఊరుకోదు

ఏ పార్టీతో కలిసున్నారో మాకు తెలుసు : రేవంత్

హైదరాబాద్: ప్రైవేట్ కాలేజీలు తమాషాలు చేస్తే ప్రభుత్వం చేతులు కట్టుకుని చూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,

(మిగతా 2వ పేజీలో)

## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు... ఈ విషయాన్ని జెన్ జీ యువతకు వివరిస్తా: రాహుల్ గాంధీ

నకిలీ ఓట్లు, నకిలీ ఫొటోలతో బీజేపీ మోసాలకు పాల్పడుతోందని విమర్శ

ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించడం లేదని ఆక్షేపణ

మోదీ, అమిత్ షా, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని వ్యాఖ్య



నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ

(మిగతా 2వ పేజీలో)

# రోడ్డు నియమాలు పాటిస్తూ వాహనాలు నడపండి

- మితిమీరిన వేగం ప్రమాదకరం.
- వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు.
- ఏకలవ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర సావిత్రి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 08 ముస్తాబాద్**

ప్రతి నిత్యం ఎదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు చూస్తూనే ఉన్నాం ఈ మధ్యకాలంలో ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. దీనికి ప్రధాన కారణాలు: అతివేగం, పరధ్యానంగా డ్రైవింగ్ చేయడం (ఉదాహరణకు, ఫోన్ వాడకం), మద్యం సేవించి వాహనం



నడపడం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం, సీటు బెల్టులు లేదా హెల్మెట్లు ధరించకపోవడం, అలసట, అదేవిదంగా సరిగా లేని రోడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. మొన్న చేవెళ్ల వద్ద జరిగిన టిప్పర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఏకలవ్య సంఘం ప్రధాన కార్యదర్శి కుర్ర సావిత్రి స్పందిస్తూ బస్సు ప్రమాదంలో మరణించిన వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ ఏ వాహనదారుడైన డ్రైవింగ్ చేసేటప్పుడు వేగ పరిమితులను మించి వెళ్లడం ప్రమాద తీవ్రతను పెంచుతుందన్నారు. ఫోన్ వాడటం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మానసిక ఒత్తిడి కారణంగా ప్రమాదాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. త్వరగా వెళ్లాలనే ఆలోచన తో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ లో దూకుడుగా వ్యవహరించడం, అలసట కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణం పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారులపై కూరగాయలు, పండ్లు, అమ్మడం వలన వాహనదారులు రోడ్డుపై వాహనాలు నిలపడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి, రోడ్లు సరిగా లేకపోవడం, కఠినమైన మలుపులు వంటివి ప్రమాదాలకు వాహన లోడింగ్: వాహనంలో అధికంగా సరుకు లోడ్ చేయడం కూడా ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న రహదారుల విస్తరణ చేయాలని కోరారు. వాహనాలు నిదానంగా నడపండి. సురక్షితంగా గమ్యం చేరుకోండి. నిర్లక్ష్యంతో వ్యవహరించి పోగొట్టుకోవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మనం జాగ్రత్త వహిస్తూ ఎదుటివారిని కూడా జాగ్రత్తగా కాపాడుకుందాం.

# వీధి కుక్కలు కనిపిస్తే తరలించాలని సంచలన ఆదేశం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 08 ప్రతినిధి**

దేశంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధి కుక్కల దాడిలో చనిపోతున్న వారి సంఖ్య బాగా పెరుగుతోంది. అదే సమయంలో జంతు ప్రేమికులు మాత్రం వీధి కుక్కల విషయంలో కరుణ చూపాలని అంటున్నారు. ఇలా భిన్నాభిప్రాయాలు నెలకొన్న నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయ స్థానం ఈ విషయం మీద దాఖలైన పిటిషన్లను విచారించి తాజాగా తీర్పు వెలువరించింది

### తలగించాల్సిందే

జనాలు ఎక్కువగా ఉండే ఆసుపత్రులు రైల్వే స్టేషన్లు బస్టాండ్లలో వీధి కుక్కలను లేకుండా చూడాలని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొంది. ఒకవేళ అక్కడ కనిపిస్తే కనుక వాటిని షెల్టర్ హోం లకు తరలించాలని ఆదేశించింది. అంతే కాదు పాఠశాలల వద్ద కూడా వీధి కుక్కలు ఉండకుండా చూసుకోవాలని కనిపిస్తే తరలించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

### అందరూ అమలు చేయాలి

విద్యా సంస్థలతో పాటు క్రీడా ప్రాంగణాలు ఇతర పబ్లిక్ ప్రదేశాలలో వీధి కుక్కలు కనిపిస్తే వాటిని అక్కడ నుంచి షెల్టర్లకు తరలించాలని కోరింది. అవసరం అయితే విద్యా సంస్థల వద్ద కంచెలు ఏర్పాటు చేసి వీధి కుక్కలు చొరబడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. వీధి కుక్కలను పట్టుకోవడంతో సరిపోదని వాటిని షెల్టర్లకు తరలించడం కూడా బాధ్యతగా భావించాలని సూచించింది. బి

### తనిఖీలు తప్పనిసరి

బివీధి కుక్కలు పబ్లిక్ ప్లేస్ లలో కానీ ప్రైవేట్ ప్లేస్ లో కానీ తిరగకుండా నిరోధించేందుకు ఎప్పటికప్పుడు తనిఖీలు క్రమం తప్పకుండా



నిర్వహించాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ విషయంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని కోరింది.

### జంతు ప్రేమికుల స్పందన

ఇక ఆ మధ్యన సుప్రీం కోర్టు ఢిల్లీలో ఉన్న వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఇచ్చిన ఆదేశాల మీద జంతు ప్రేమికులు అయితే ఆందోళన నిర్వహించారు. మూగ జీవులను రక్షించాలని కోరారు. చాలా మంది ప్రముఖులు సెలెబ్రిటీస్ కూడా ఈ విషయంలో తమదైన స్పందనను వ్యక్తం చేసారు. ఇపుడు సుప్రీంకోర్టు ఇపుడు దేశవ్యాప్తంగా వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని తప్పించి రోడ్ల మీద తిరిగేలా చేయవద్దు అని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించిన నేపథ్యంలో జంతు ప్రేమికులు ఎలా రియాక్ట్ అవుతారో చూడాల్సి ఉంది.

# టిఆర్టిఎఫ్ కార్యవర్గ ఎన్నిక

- టిఆర్టిఎఫ్ ఇల్లంతకుంట మండల అధ్యక్షునిగా పచ్చిమట్ల అనిల్ కుమార్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 08 సిరిసిల్ల ప్రతినిధి**

శనివారం తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) ఇల్లంతకుంట మండల శాఖ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట యందు మధ్యాహ్నం 12 గంటలకు జరిగినది. ఇట్టి సమావేశానికి సభాధ్యక్షులుగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ వ్యవహరించినారు.

ఇట్టి సమావేశంలో ఇటీవల జరిగిన పరిణామాలపై పలువురు వక్తలు ప్రసంగించడం జరిగినది తదనంతరం ఇల్లంతకుంట మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల శాఖ ఎన్నికల అధికారిగా టిఆర్టి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ వ్యవహరించగా ఎన్నికల పరిశీలకులుగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర బాధ్యులు పోతుగంటి రమేష్



వెల్దె కుమారస్వామి



పచ్చిమట్ల అనిల్ కుమార్

వ్యవహరించారు.

### నూతన కార్యవర్గం.

(టి ఆర్ టి ఎఫ్ ఎఫ్) మండల అధ్యక్షులుగా పచ్చిమట్ల అనిల్ కుమార్ (సోషల్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ నిమ్మపల్లి ఇల్లంతకుంట) మండల ప్రధాన కార్యదర్శి గా వెల్దె కుమారస్వామి (ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ వెల్జిపూర్ ) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా కటకం రాజ్ కుమార్, పూదరి స్వప్న, రాష్ట్ర కౌన్సిలర్లు గా రెంటాల రమణారెడ్డి, ఎర్రోళ్ల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తదనంతరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నికైన పచ్చిమట్ల అనిల్ కుమార్, వెల్దె కుమారస్వామి మాట్లాడుతూ తమను మండల అధ్యక్ష ప్రధాన ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని, తమ ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి నిబద్ధతతో వ్యవహరిస్తూ సంఘ ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పిఆర్సి గడువు పూర్తయి రెండు సంవత్సరములు గడిచినను పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు పరచకపోవడం సరైన పద్ధతి కాదని వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకుని 60% ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన డిఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. టెట్ క్వాలిఫై అయిన ఉపాధ్యాయులే ప్రమోషన్కు మరియు ఉద్యోగంలో కొనసాగడానికి అర్హులని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో తిరిగి టిఆర్టి తరపున కౌంటర్ రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, పోతుగంటి రమేష్, పచ్చిమట్ల అనిల్ కుమార్, వెల్దె కుమారస్వామి, కటకం రాజ్ కుమార్, రెంటాల రమణారెడ్డి, పూదరి స్వప్న, కోల వినయ్ కుమార్, గాజేంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, గుగులోత్ రమేష్ నాయక్, బూట్ల శ్రీనివాస్, పులి ప్రవీణ్ కుమార్, పేరుక వెంకటేశ్వరరావు, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్, లక్కే లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 08 ప్రతినిధి**

శ్రీనివాస్ చారి కూతురు. వివాహానికి హాజరైన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి. మండల అధ్యక్షుడు కోడె రమేష్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు. ఎలేందర్ మోహన్ సీనియర్ నాయకులు. గంట అశోక్ పత్తి స్వామి నాగరాజుగౌడ్ డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ నర్సింలు రాజు నవీన్ నాయకులు పాల్గొన్నారు దేవేందర్ యాదవ్ పుల్య నాయక్ రాజేష్ రాజు హరీష్ నాయకులు పాల్గొన్నారు.



# వధువు పావనికి పుస్తె మట్టెలు వితరణ.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 08 గంభీరావుపేట రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట మండల కేంద్రానికి చెందిన పావని వివాహానికి కరీంనగర్ డైరీ పాల కేంద్రం సహకారంతో అధ్యక్షుడు గంట రమేష్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు వధువుకు అందజేశారు. కరీంనగర్ డైరీ పాల కేంద్రం యాజమాన్యానికి పావని తల్లిదండ్రులు లక్ష్మి రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంట శ్రీనివాస్, కొంకటి నర్సింలు, కలకుంట్ల ముత్యంరావు, ప్రధాన కార్యదర్శి ముప్పిడి కార్తీక్ సలహాదారు గోగు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోళ్ల అన్నమ్మ.**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సంధర్బంగా చేర్యాల పట్టణంలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్ జక్కుల తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ తద్క లింగం అల్లం శ్రీనివాస్, ఆరుట్ల వినీత్ గూడ రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ వెలుగల మల్లేశం రాగుల శ్రీనివాస్ రెడ్డి తాటికొండ సదానందం పోతుగంటి ప్రసాద్ అంబాల రాము గౌడ్ చింతల మల్లేశం ఖాత శ్రీనివాస్ బోదాసు నాగేంద్రబాబు రఘువీర్ శేవెల్ల రాజయ్య అందే నాని మిట్టపల్లి నర్సిరెడ్డి మల్లిగారి నర్సింలు ఎండీ నాజర్ బుట్టి బిక్షపతి కలిమ్ పాషా గదరాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సెంటర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ధర్నా

- కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోళ్ల అన్నమ్మ.**



చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం స్థానిక వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు బ్రిడ్జిపై ఆందోళన నిర్వహించారు. అరగంట పాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి చేర్యాల ఏఎస్ఐ నవీన్ కుమార్ పోలీస్ సిబ్బందితో చేరుకొని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గత రెండు సంవత్సరాలుగా గాంధీ సెంటర్ వద్ద సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో కనీసం నీరు కొట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో కంకర రాళ్లు దుమ్ము దూళితో వ్యాపారస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చరిత్ర కలిగిన గాంధీ సెంటర్ ను నిర్వీర్యం చేస్తూ బ్రిడ్జి పొడవును పెంచడంతో పోచమ్మ వీధి- కడవెరుగు రోడ్డు వెళ్లే దారులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ చౌరస్తాను సుందరీకరణ చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా సాగుతున్న పనుల పట్ల ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మద్దతు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలన

**మేకార్తి దినపత్రిక నవంబర్ 08 వేములవాడ**



రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**
శుక్రవారం గీసుగోండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, చంద్రయ్య పల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనాధపురం గ్రామాలలో సి ఆర్ ఆర్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న 33 లక్షల 59వేల రూపాయలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.

# అభినందించిన పోలీస్ కమిషనర్



**మేకార్తి దినపత్రిక నవంబర్ 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
హెడ్ కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐ ప్రమోషన్ పొందిన 1) కె.వెంకటేష్ మరియు 2) వై.అశోక్ లను అభినందించిన పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్ ఐపీఎస్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.

# సుల్తాన్ నగర్ లో ఇంటింటా ప్రచారం.

**- జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎర్రగడ్డ డివిజన్‌లోని సుల్తాన్ నగర్ ప్రాంతంలో డివిజన్ ఇంచార్జ్ జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో కలిసి ఉదయం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నవంబర్ 15 తేదీన స్పెషల్ లోక్ అదాలత్.

**- సి పి విజయ్ కుమార్ ఐపీఎస్**
**- కమిషనరేట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న 2230 కాంపౌండబుల్ కేసుల్లో రాజీ పడవచ్చు.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ**



నవంబర్ 15 తేదీ వరకు ప్రతి రోజు కూడా లోక్ అదాలత్ జరుగుతుంది . చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు .చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది.

# క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు , ములకలపల్లి మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి మరియు 5 మండలాల బీ ఆర్ఎస్ నాయకులు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**
నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసిన కాంగ్రెస్ బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పిలుపుమేరకు నేడు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, ములకలపల్లి మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి మరియు 5మండలాల టిఆర్ఎస్ నాయకులతో కలిసిఎమ్మెల్యే అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికి మార్గాలుగా మారాయని.ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కనీసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేలకు చీమకుట్టినట్టు కూడా లేదని. డి ఎం ఎఫ్ టి (మైనింగ్), సి ఎస్ ఆర్ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడం లేదని.సిట్/స్టాండ్ ఎమ్మెల్యేలు తప్ప ప్రజల కోసం ప్రజాసంక్షేమం కోసం నిలబడేవారు లేరని.అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్క రోడ్డు కూడా పొయ్యలేదని...పొయ్యకపోగా గుంతలు పడ్డ రోడ్లకు సైతం మరమ్మతులు చేసే దిక్కు లేదని.అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో 23కోట్లతో



సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి పనులను మొదలు పెడితే 2సం దాటినా ఆ పనులను పూర్తి చెయ్యకపోవడంతో అశ్వారావుపేటలో నివసించే ప్రజలు,వ్యాపారస్తులు మరియు పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని.భారీ వాహనాలు వెళ్ళే క్రమంలో ఆ రాళ్ళు ఎగిరివచ్చి అద్దాలపై పడి పగిలే పరిస్థితి ఉన్న కనీసం కన్నెత్తి చూసిన నాధుడు లేదని.గిరిజన గ్రామాల్లో మంచి నీరు రావడం లేదు వీధి లైట్లు వెలగడం లేదు చెత్త ట్రాక్టర్ రావడం లేదు

# విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల..

**- నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం**
**- నైపుణ్యంతో మరింత బలం**
**- శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యసాధన భయం, అలసటను అధికమించండి**
**- శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ**




**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**
నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు.శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ ఇద్దరు వ్యక్తులు రిమాండ్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులోని ముసుకుపల్లి వాగు నుండి నిన్న అనగా తేదీ: 06.11.2025 రోజున రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ మరియు యజమానులైన కొందిపప్పుల రాజు మరియు కొందికప్పుల ప్రవీణ్ అను వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని ఈరోజు జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది...
ఇట్లు సిరిసిల్ల అశోక్, ఇల్లంతకుంట ఎస్సై

# వందేమాతరం గీతం ఆలపించిన విద్యార్థులు


**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు కలసి 150 సంవత్సరాల వందేమాతరం గీతాన్ని అలపించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు భారతమాత చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... వందే మాతారాం గెయ్యం ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి ని రగిలించే శక్తి ఉందని అన్నారు. బంకించంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు.దింతో భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్క భారతీయడు గర్వించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామాలక రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



సాదా బైనమాల రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయినట్లు బోధన సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ సిబ్బంది,జిపిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.... భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాదా బైనమాలు రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తిచేయాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు.

# నేడు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని

**కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ పిలుపునిచ్చారుకావలి.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



వాంకిడి మండలం రేపు ఉదయం 12గంటలకు కాంగ్రెస్ పార్టీ కారాయల లో ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.
నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల సంక్షేమమే ఆయన లక్ష్యమని అన్నారు. రేపటి జన్మదిన వేడుకల సందర్భంగా అరటే పండ్లు పంపిణీ, చెట్ల నాటకం, వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలకు హాజరై సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని నారాయణ పిలుపునిచ్చారు.

# ఎస్.సి కాలనీలో రూ.40 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



రామరెడ్డి పట్టణంలోని ఎస్.సి కాలనీలో రూ.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేసారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కాలనీలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి, సిఆర్ఆర్ నిధుల ద్వారా రూ.40 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, వేగంగా పరిష్కరించినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు.సభలో మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, “రామరెడ్డి మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గ్రామాల్లో సీసీ రోడ్లు, గంగమ్మ వాగు పై వంతెన, రామరెడ్డి రామాలయ దేవస్థానం, కలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది. ప్రజల ఆశీస్సులతో రామరెడ్డి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంగ్ ట్రాన్స్‌ప్లాంట్‌తో కొత్త జీవితం

**– యశోద వైద్యుల విజయగాథ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారికి లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కొత్త జీవం ఇస్తుందని యశోద హాస్పిటల్ వైద్యులు తెలిపారు. హనమకొండ బాలసముద్రం యశోద హాస్పిటల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో డాక్టర్ వడ్డెపల్లి చెతన్ రావు, డాక్టర్ మంజునాథ్ బలే మాట్లాడుతూ, బ్రెయిన్‌డెడ్ దాతల ఊపిరితిత్తులను మార్పిడి చేయడం ద్వారా రోగులు మళ్లీ స్వేచ్ఛగా ఊపిరి పీల్చగలుగుతున్నారని చెప్పారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రులు పల్మనరీ ఫైబ్రోసిస్, సీఓపీడి, కోవిడ్ తర్వాత ఊపిరితిత్తుల నష్టం వంటి వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో మొదటిసారిగా పారాక్వాట్ విష ప్రభావంతో దెబ్బతిన్న ఊపిరితిత్తులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చేయడం తమ విజయంగా పేర్కొన్నారు. ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షించగలడని, అందరూ అవయవదానం చేయాలని వైద్యులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట మద్దు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయుచున్న నవీన్ యాదవ్, విజయాన్ని కాంక్షిస్తూ,

**– దళిత సంఘాల ఆధ్వర్యంలో,,**
**– ( టీ ఎం హెచ్ డి ) దళితరత్న డాక్టర్ కొరిపల్లి,,,,**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న, నవీన్ యాదవ్, విజయాన్ని కాంక్షిస్తూ,,, 79 వ డివిజన్ అంబేద్కర్ నగర్ లో, నిర్వహించినటువంటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని, భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించాలని, డివిజన్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన దళిత సంఘాల నేతలు, జూబ్లీహిల్స్ అంబేద్కర్ నగర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, నీరుడు జయరాం అధ్యక్షతన నిర్వహించిన, ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,,,"" తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ,నవీన్ యాదవ్,ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, డివిజన్ పెద్దలు నిర్వహించిన, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మేళ్లచెరువు కృష్ణ బాబు మాదిగ, హరిబాబు, కిరణ్ మాదిగ, సత్తయ్య మాదిగ, నరేష్, వెంకటేశ్వర్లు, గురులింగం, లింగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని

**– కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ పిలుపునిచ్చారుకావలి.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

వాంకిడి మండలం రేపు ఉదయం 12గంటలకు కాంగ్రెస్ పార్టీ కారాయల లో ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల సంక్షేమమే ఆయన లక్ష్యమని అన్నారు. రేపటి జన్మదిన వేడుకల సందర్భంగా అరటే పండ్లు పంపిణీ, చెట్ల నాటకం, వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలకు హాజరై సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని నారాయణ పిలుపునిచ్చారు.

# పరిసరాల పరిశుభ్రత ను ప్రతి ఒక్కరు పాటించాలి

**– ఆదిత్యనగర్ లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం**
**– కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో శుక్రవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికుల చేత ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య నగర్ కాలనీ అంతటా చెత్త తొలగింపు, డ్రైనేజీలను శుభ్రపరిచే పనులు, రోడ్ల శుభ్రత తదితర కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సుమారు 30మంది,ఒక జెసిబి, రెండు ట్రాక్టర్లు లతో విస్తృతంగా పనులు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ను ప్రతి ఒక్కరు పాటించాలని కోరుతూ ప్రతి కాలనీ పరిశుభ్రతపై నిరంతరం మున్సిపాలిటీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రజల సహకారంతో దమ్మాయిగూడను మరింత స్వచ్ఛంగా, హరితంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయిని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గీసుగొండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, చంద్రయ్యపల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనాధపురం గ్రామాలలో శుక్రవారం సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. సి ఆర్ ఆర్ మరియు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో రూ.33 లక్షల 59 వేల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని



చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజల సంపదను దోచుకుందని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పరకాల డైరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్నవడ్లకు రూ.500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి వంటి పథకాలు అందజేస్తున్నామని వివరించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

# 150 సంవత్సరాల వందేమాతరం గీతం ప్రత్యేక ఆలాపన

**– పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

కొత్తగూడెం :కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము మన జాతీయ దేశభక్తి గీతమైన వందేమాతరంకు ఈరోజు నాటికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా అన్ని విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలందరూ కూడా ఈ రోజున 10 గంటలకు వందేమాతర గీతం ఆలపించాలని



ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నవంబర్ 7 నాడు ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్ విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి వందేమాతర గీతం హృద్యంగా ఆలపించి ఆ గీతానికి గౌరవాన్ని ఆపాదించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, వందేమాతర గీతం యొక్క ఆవిర్భావాన్ని, స్వాతంత్రోద్యమంలో అది రగిలించినటువంటి దేశభక్తిని వివరిస్తూ 1870 సంవత్సరం నవంబర్ 7న, బంకించంద్ర చటోపాధ్యాయ అనే గొప్ప రచయిత తాను రాసిన ఆనందమఠం అనే పుస్తకంలో ఈ గీతాన్ని రాయడం జరిగిందని తెల్లవారి దాస్య సుఖాల నుండి విముక్తి కావడానికి, బ్రిటిష్ ధరలను తరిమికొట్టడానికి, సాగిన సుదీర్ఘ స్వాతంత్రోద్యమంలో ఈ వందేమాతర గీతం రణం నినాదాన్ని రగిలించి ప్రజలలో దేశభక్తిని పొంగి పొరలించి, మన దేశ స్వాతంత్ర సముపార్జ నలో క్రియాశీలక పాత్ర వహించినందున 1947 ఆగస్టు 15న మనకు స్వాతంత్రం వచ్చిన తర్వాత 1950 నవంబర్ 7న ఈ గీతాన్ని జాతీయగీతంగా సభ ఆమోదించిందని

# సామాన్య భక్తులకు అంజన్న మొక్కులు దూరం చేయొద్దు

**– జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

ప్రశాంతంగా దేవుడిని దర్శించుకునేందుకే భక్తులు దూర ప్రాంతాల నుండి దేవాలయాలను సందర్శిస్తుంటారు. మొక్కులు చెల్లించుకునేందుకు కుటుంబసభ్యులతో దైవదర్శనాలకు వెళుతుంటారని అధికారుల పుణ్యమా అని తనివితీరా దేవుడిని దర్శించుకోవడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సి పరిస్థితి వస్తోంది. జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని తీసుకున్నా ఆర్జిత సేవల టిక్కెట్లు రేట్లు షాక్ కొట్టేలా ఉన్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంలో టిక్కెట్ ధరలు ఉన్నాయి..దూరం నుంచే దేవుడిని దర్శించుకుని తిరుగుముఖం పట్టాల్సిన పరిస్థితి దాపురించింది. భక్తుల నుంచి వీలైనంత త్వరగా రాబట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.తప్ప భక్తుల భద్రత తావులేకుండా పోయింది. ప్రధాన దేవాలయాల్లో దర్శనం టిక్కెట్ల ధరలు రోజురోజుకూ పెంచేస్తున్నారు. రేట్లు పెంచి సామాన్య ప్రజలకు దేవుడి ని దూరం చేస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ అన్నారు.

# దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగ్

**– అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులు అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



పాల్వంచ :గురువారం నాడు అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు,మాస్కులు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది.

# విద్యార్థుల బతుకులు రోడ్డుపాలు చేసిన ప్రభుత్వాలు

**– ఎస్ఎఫ్ఐ హుస్నాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హుస్నాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం హుస్నాబాద్ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 6 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న 8400కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల విడుదల చేయాలని వారన్నారు గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలు,ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు, స్వచ్ఛందంగా వారికి వారే బంధు ఇచ్చుకోవడం జరిగిందీ దీనివల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారు చదువులకు దూరమై ఒకేసారి పరీక్షలు రాయాలంటే ఇబ్బందులు పడుతూ విద్యార్థులు విద్యను నష్టపోతున్న పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు సొంత ఇంటి కల పేదవారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు సొంతింటి కల పేదవారి జీవితాల్లో వెలుగును నింపే కార్యక్రమం చేపట్టి సొంతింటి కల నిజం చేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, కొత్తగూడెం నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు కూ నంనేని సాంబశివరావు కి, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా కి, జిల్లా మండల అధికారులకి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ధన్యవాదాలు గుడిపాడు గ్రామస్తుల తరఫున తెలియజేస్తున్నాను

# కటికనపల్లిలో దొంగతనం: కేసును చేదించి దొంగ ను పట్టుకుని రిమాండ్ కు తరలించిన : ఎస్ఐ ప్రవీణ్ కుమార్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన బోనగిరి వెంకటేశం తన ఇంట్లో దొంగతనం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వరంలోని పోలీసులు నేరస్తుడు గడమల్ల సదన్ కుమార్ అనే వ్యక్తిని పట్టుకొని విచారణ చేయగా దొంగిలించిన వస్తువులు ఒక జత బంగారం మాటీలు బరువు అందాదా పావుతులం ఒక బంగారు రింగ్ బరువు అందాదా పావు తులం ఒక వెండి బ్రాస్లెట్ బరువు అందాదా రెండు తులాలు, రెండు వెండి గొలుసులు బరువు అందాదా నాలుగు తులాలు, ఒక జత వెండి పట్టీలు బరువు అందాదా రెండు తులాలు 20 వెండి లక్ష్మీదేవి బిల్లలు బరువు అందాదా రెండు తులాలు , ఒక లాప్ టాప్ సీజ్ చేసి నిందితుని రిమండ్ కి తరలించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు



# విద్యార్థుల బతుకులు రోడ్డుపాలు చేసిన ప్రభుత్వాలు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**




ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు సుద్దాల వంశి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 6 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న 8400 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల విడుదల చేయాలని వారన్నారు గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలు,ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు, స్వచ్ఛందంగా వారికి వారే బంధు ఇచ్చుకోవడం జరిగిందీ దీనివల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారు చదువులకు దూరమై ఒకేసారి పరీక్షలు రాయాలంటే ఇబ్బందులు పడుతూ విద్యార్థులు విద్యను నష్టపోతున్న పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది కావున వెంటనే ప్రభుత్వం విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కిషోర్, మహేష్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స లో ప్రచారం నిర్వహించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ,భేరి రామచంద్ర యాదవ్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపుకై ప్రచారం చేస్తున్న రాష్ట్ర మంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ యూసుఫ్ గూడా ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ కృష్ణానగర్ వివిధ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. నవీన్ యాదవ్ ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరికీ అండదండగా ఉంటూ అందరివాడు అనిపించుకుంటాడు నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే నవీన్ యాదవ్ నీ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్, పాములేటి యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు యాదవ్, గొర్రెల మేకల సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సినిమా ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ



అభిమానులు కార్యకర్తలు మరియు బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# కాపు ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



మోతినగర్ కమ్యూనిటీ హాల్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించటానికి బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మున్నూరు కాపు మరియు కాపు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మరియు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ మరియు విశిష్ఠ అతిథి గా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ బీజేపీతో కలసి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని స్థాయిల్లో కృషి చేస్తోంది. ఈసారి ఉమ్మడి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన కో ఆర్డినేటర్లు, ప్రెసిడెంట్లు, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు కోసం వారం - పది రోజుల నుండి అహర్నిసలు కష్టపడుతున్న : ఎమ్మెల్యే జారే

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ప్రతిరోజు తన టీం తో ఏదో ఒక సందడి చేసుకుంటూ అవ్వలను, అక్కలను, అన్నలను, తమ్ములను వర్తకులను ప్రతి ఒక్కరినీ ఆప్యాయతంగా పలకరించి, నవ్వి నవ్విస్తూ హుషారుగా తన పాటలతో అన్యుహ రీతిలో ప్రచారం నిర్వహిస్తున్న జారే ఆదినారాయణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజాపాలల్లో భాగంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచి ఒక సన్నబియ్యాన్ని, ఒక ఫ్రీ బస్సు, గ్యాస్ సబ్సిడీ, రేషన్



కార్డులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి పనులను చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రభుత్వం చేసిన పథకాలను చెప్పుకుంటూ ప్రచారంలో మొదటి స్థానంలో దూసుకు వెళ్తున్న జారే ఆదినారాయణ ఈరోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా అక్కడ ప్రజలతో, నాయకులతో కలిసి తన టీం తో పాటు నవీన్ యాదవ్ ఎన్నికల బ్యాలెట్ నమూనా పాంప్లెట్స్ చూపించుకుంటూ మీ యొక్క అమూల్యమైన ఓటుని నవీన్ యాదవ్ హస్తం గుర్తుపై వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్క ఓటర్లను విన్నవించుకున్న జారే ఆదినారాయణ ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూబ్లీహిల్స్ నాయకులు, మహిళల నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, వేయవొద్దని ప్రజల కు సుచించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ మరియు గురుగోవింద్ సింగ్ నగర్ లలో డ్రైనేజీ లైన్ పుడుకపోయి డ్రైనేజి నీరు రోడ్డుపైన పొంగుతుదన్న విషయాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, సత్యరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్ భాను**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద పుస్తకాలు చదువుతూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల చదువులు రోడ్డుమీద వేసిన ముఖ్యమంత్రి గారి కి కనివిప్పు కలగాలని ఆందోళన చేయడం జరిగింది... రేవంత్ రెడ్డి చెప్పుకొని తిరిగే ప్రజా పాలనలో విద్యార్థులకు దక్కాల్సిన స్కాలర్షిప్లు పెండింగ్లో పెట్టడం సిగ్గుచేటు వాటిని విడుదల చేయాలని విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ నాయకత్వం రోడ్లపైకి ఎక్కుతే రాష్ట్రంలో విద్యార్థి నాయకుల పై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు విద్యార్థుల గొంతునొక్కడమే తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలననా అని వారు అన్నారు ఇప్పటికే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 రోజులకేంచి నిరంతర కార్యక్రమాలకి నిరంత పోరాటాలకు పిలుపునిస్తుందని వారి సందర్భంగా తెలియజేశారు




అవసరమైతే రానున్న రోజులలో చలో సెక్రెటరీ కార్యక్రమం పెట్టడానికి కూడా వెనకాడదని వారి సందర్భంగా హెచ్చరించారు వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి వారు డిమాండ్ చేశారు.

# రాచకొండ సీపీ ఆదేశాలతో రాధికా చౌరస్తాలో సామూహిక 'వందేమాతరం' గీతాలాపన

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



భారత జాతీయ గీతం 'వందేమాతరం' ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, రాచకొండ పోలీస్ కమిషనర్ (సీపీ) సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఏఎస్ రావునగర్ డివిజన్‌లోని రాధికా చౌరస్తాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) రామలక్ష్మణ్ రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు, భాష్యం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ నినాదంగా నిలిచిన ఈ గీత ప్రాధాన్యతను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) ఎం. ప్రభాకర్ రెడ్డి, కుషాయిగూడ సీఐలు రామ లక్ష్మణ్ రాజు, రుద్వీర్ కుమార్, ఎస్సైలు భాస్కర్, లింగారెడ్డి, ఏఎస్సైలు యేసు రత్నం, ఆరోగ్య రాజు, పర్వతాలు, నర్సింలుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణాన్ని పెంపొందించింది.

# చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం

**- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి పిట్టల నాగరాజు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

జనవిజ్ఞాన వేదిక కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కాప్రా మండల పరిధిలో 45 ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి చెందిన 8500 మంది విద్యార్థిని, విద్యార్థులతో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను 2025 ని ఘనంగా నిర్వహించామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి పిట్టల నాగరాజు తెలియజేశారు. చర్లపల్లి ప్రభుత్వ



పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో కలిసి వారు చెకుముకి సైన్ సంబరాలు 2025 ప్రశ్నపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెకుముకి సైన్ సంబరాలు విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు, శాస్త్రీ అవగాహనను దృక్పథాన్ని పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ నెల 21 తేదీన జరిగే మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ప్రతి ఒక్క పాఠశాల నుండి తరగతికి ఒక్కరు చొప్పున ముగ్గురు తమ పాఠశాలకి ప్రతినిత్యం వహిస్తూ మండల స్థాయి టాలెంట్ టెస్టులో పాల్గొంటారన్నారు. ఈ చెకుముకి సైన్ సంబరాలు విజయవంతంలో భాగస్వాములైన వివిధ పాఠశాలలో యజమాన్యాలకి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ తహాశీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మార్వో కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం జరిగింది. కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని, భారతదేశం పట్ల తమ అంకిత భావాన్ని చాటారు. దేశ ఐక్యత ప్రేరణగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఈ సందర్భంగా తహాశీల్దార్ రామకృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా వందే మాతరం 150 ఏళ్ల సంబరాలు.





**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖమైన నినాదంగా మారి యావద్భారత ప్రజానీకాన్ని ఉద్యమంలోకి ఉరికించిన వందే మాతరం గేయం రూపొంది 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని ఉత్సవంగా జరుపుకోవాలని కేంద్ర మంత్రివర్గ నిర్ణయం, భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందే మాతరం 150 ఏళ్ల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన వందే మాతరం గేయాన్ని రచించారని, దానిని రవీంద్రనాథ్ టాగూర్ స్వరపరిచి 1896లో మొదటిసారిగా పాడారని, 1905 బెంగాల్ విభజన సమయానికి ఈ గేయం పరేడ్ సాంగ్ గా పేరొందిందని, 1950లో జాతీయ గేయం హోదా దక్కిందని పేర్కొన్నారు.బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన రాజకీయ నిరసనల సమయంలో వందే మాతరం గేయం ఊపందుకుంది. బాల గంగాధర తిలక్, లాలా లజపతి రాయ్, భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ వంటి యోధులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఆంధ్ర రాష్ట్రం సహా దేశమంతా ఈ గేయాన్ని బిపిన్ చంద్ర పాల్ విస్తరింపజేశారు. జాతీయవాదం, ఐక్యత, బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో ఈ గీతం ఉత్తేజపరిచే నినాదంగా మారడంతో బ్రిటిష్ ప్రభుత్వం దీనిని నిషేధించింది. ఆనంద మఠం నవలలో భాగమైన ఈ వందే మాతరం గేయం ఎన్ని నిషేధాలకు, మార్పులకు గురైనా, అవన్నీ తాత్కాలికమే. స్వాతంత్ర్యం కోసం నిరసన తెలిపే ప్రతి గొంతుకకూ ఊపిరినిచ్చింది వందేమాతరం గేయం అని వక్తలు కొనియాడారు. ముందుగా భరతమాత, బంకించంద్ర ఛటర్జీ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, వందేమాతరం గేయం ఫోటోను పూలతో అలంకరించి, సామూహిక వందే మాతరం గేయం ఆలపించిన అనంతరం అందరి చేత స్వదేశీ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులతో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, ఎన్ చెన్నయ్య, రచ్చ చక్రధర్, కె ప్రసన్న భారతి, నవీన్ చంద్ర, చంద్ర సేనా రెడ్డి, టి కల్పనా కుమారి, సత్యనారాయణ, జి శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలి

**- గజ్వేల్ నియోజకవర్గసిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగ కృష్ణ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

గజ్వేల్ సాయి బాలాజీ పత్తి మిల్లులో సిసిఐ కేంద్రాన్ని పరిశీలించి పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలని గజ్వేల్ నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగ కృష్ణ అన్నారు. తేమ శాతం 8 నుంచి 12 వరకు కొనుగోలు చేస్తామని చెప్తున్నప్పటికిఒక్కో పాయింట్ కు 81 రూపాయి చొప్పున తగ్గిస్తూ మద్దతు ధర కన్నా సుమారు 12 తేమ ఉన్న పత్తిని 7800కే ఖరీదు చేస్తున్నారు దీనివల్ల రైతు కనీస ప్రభుత్వ నిర్దేశిత ధర 8110కూడా పొందడం లేదు కాబట్టి తేమ శాతము 8 నుంచి 12 వరకు మద్దతు ధరలో కోత పెట్టొద్దనిఆ తర్వాత 12 నుంచి కనీసం 18 తేమశాతం వరకైనా కొనుగోలు చేయాలని రెండవది చాలామంది కౌలు రైతులు భూమి కౌలుకు తీసుకొని పత్తి పండిస్తున్నారు వారు సీసీఐ కేంద్రంలో అమ్ముకునే సందర్భంలో తప్పనిసరిగా భూ పట్టేదారు రావాలని అలాగే అతని వేలిముద్ర ఉంటే తప్ప పత్తి తీసుకోమని సిసిఐ పెట్టిన నిబంధన ఎత్తివేయాలి ఎకరానికి గతంలో నిర్ణయించిన 12 క్వింటాళ్ల బదులు ఏడు క్వింటాలకు తగ్గించడానికి తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలి గతంలో వలె 12 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలి ఈ సంవత్సరం కురిసిన వర్షాల వల్ల రైతులు బాగా నష్టపోయినారు దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెడుతుంటే దేశమే అభివృద్ధి చెందినట్లు కాదు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వము పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా పనిచేస్తుంది



కార్పొరేట్లైనా ఆదానిలాంటి వారికి అనేక రాయితీలు ఇస్తూ రైతులనేమో ఈ విధంగా ఇబ్బంది పెట్టడం ఏమాత్రం సమర్థంకాదు కాబట్టి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రైతుల న్యాయమైన ఈ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్లమెంట్ సభ్యులు కేంద్ర జౌళి శాఖ మంత్రి తో మాట్లాడి పరిష్కరించాలని ముఖ్యంగా ఎంపీ రఘునందన్ రావు సీసీఐ కేంద్రాల ప్రారంభ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చొరవ తీసుకోవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కొండ కింది పోచయ్య, బొడ్ల సాయి వెంకట చారి దాసరి యాదయ్య, గూడ రాజు, చింతకింది కనకయ్య, ఎండి షాదిక్ తదితరులు పాల్గొన్నారు.

2

# నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసిన కాంగ్రెస్

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ఎస్ నాయకులు**

**- అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పిలుపు మేరకు శుక్రవారం రోజున అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఐదు మండలాల బిఆర్ఎస్ నాయకులతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికి మార్గాలుగా మారాయని, ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కనీసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే లకు చీమకుట్టినట్టు కూడా లేదని డిఏంఎఫ్టి(మైనింగ్),సిఎస్ఆర్ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడం లేదని సిట్/స్టాండ్ ఎమ్మెల్యేలు తప్ప ప్రజల కోసం ప్రజాసంక్షేమం కోసం నిలబడేవారు లేరని అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్క రోడ్డు కూడా పొయ్యలేదని పొయ్యకపోగా గుంతలు పడ్డ రోడ్లకు సైతం మరమ్మతులు చేసే దిక్కు లేదని, అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో 23కోట్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి పనులను మొదలు పెడితే 2సం దాటినా ఆ పనులను పూర్తి చెయ్యకపోవడంతో అశ్వారావుపేటలో నివసించే ప్రజలు,వ్యాపారస్తులు మరియు పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని,భారీ వాహనాలు వెళ్ళే క్రమంలో ఆ రాళ్ళు ఎగిరివచ్చి అద్దాలపై పడి పగిలే పరిస్థితి ఉన్న కనీసం కన్నెత్తి చూసిన నాధుడు లేడని,గిరిజన గ్రామాల్లో మంచి నీరు రావడం లేదు వీధి లైట్లు వెలగడం లేదు చెత్త ట్రాక్టర్ రావడం లేదు మాహా ప్రభు అని వేడుకున్నా పట్టించుకోవడంలేదని మహిళలు రోడ్డెక్కి తమ బాధను నిరసన రూపంలో తెలియజేస్తున్నారని,నన్ను గెలిపించకపోయిన నాకే బాధ వేసి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరానని,గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఇంకెవరినో గెలిపించాలని జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు అందరు హంగామా చెయ్యడం విచిత్రంగా ఉందని, మణుగూరులో పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి హేయమైన చర్యని.ఏదైనా ఉంటే కోర్టు ద్వారా చూసుకోవాలి కానీ ఇలాంటి రౌడీ రాజకీయాలు చేయడం ఏంటని మండపడ్డారు. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తుందని.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి రావాల్సిన నిధులు వచ్చే దాకా నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే వరకు మరిగి గత ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను వెంటనే పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆపేది లేదని, వెంటనే స్పందించి పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,ఐదు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం

**- టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం యూసుఫ్ గూడ లోని "ఎస్ బి హెచ్ " ఎస్ బి ఎచ్ కాలని, శ్రీకృష్ణ దేవరాయ నగర్, పల్లవి అపార్ట్మెంట్, వాల్మీకి దేవాలయం వివిధ బూత్ నెంబర్ 288 లో తెలంగాణ రాష్ట్ర అదికార ప్రతినిది భండారు శ్రీకాంత్ రావు, కప్పర భాను ప్రకాశ్ రావు గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించి పేదల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కప్పర భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ బి అర్ ఎస్ మాయమాటలు జూబ్లిహిల్స్ ప్రజలు నమ్మే పరిస్తితి లేక కాంగ్రెస్ పై విషప్రచారాలు చేస్తున బి అర్ ఎస్ ను తమ నియోజగవర్గం నుండి తరిమి వేసేందుకు జూబ్లిహిల్స్ ప్రజలు ఎన్నికల డేట్ కోసం ఎదురుచూస్తున్నారు అని వారు తెలిపారు.అనంతరం మంత్రి శ్రీదర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లతో కలసి ప్రచారం లో పాల్గొన్నారు.

# 150 ఏళ్ల వందేమాతరం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మహా జ్వాల మంత్రం వందేమాతరం 150 ఏళ్ల సందర్భంగా బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపై తెచ్చిన మహా జ్వాల వందేమాతరం ఈ గీతం ఇచ్చిన శక్తితో ప్రతి పౌరుడు ఓ ఉద్యమ కనికగా మారారు ఉరి కొయ్యలు కళ్ళ ముందు కనబడుతున్న వందేమాతరం గీతాన్ని విడవని అమరుల ఎందరో పండితుల నుంచి పౌరుల వరకు ఇది ఒక విప్లవ సాహిత్యం అంతటి స్వతంత్ర కాంక్షను కలిగిన జాతీయ గీతం వందేమాతరానికి నేటితో 150 ఏళ్లు. బకిం చంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రాశారు. ఈ సందర్భంగా శిశు మందిర్ స్కూల్ విద్యార్థులతో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించిన అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు ప్యాకెట్స్ పంచి పెట్టిన మండల మండల అధ్యక్షులు గూగులోత్ శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ప్రధాన కార్యదర్శి, పూనెం నవీన్ కుమార్, భానోత్ మల్లేష్ తంగేళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగారంలో వందేమాతరం 150 ఏళ్ల వసంతోత్సవాలు

**- కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి**




**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

మాతృభూమి గీతం "వందే మాతరం" రచయిత బంకింఛంద్ర చటర్జీ రచించిన స్ఫూర్తిదాయక గీతానికి నీటికి150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నాగారం మున్సిపల్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు కలిసి "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని దేశభక్తితో ఉత్సాహంతో జరుపుకున్నారు. అంతరం కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 7న ఉదయం 10 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 'వందే మాతరం' గీతాన్ని సామూహికంగా గానం చేయడం దేశభక్తికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి పౌరుడు భారత మాత పట్ల గౌరవం, గర్వం కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి. నాగిరెడ్డి మేనేజర్, బి. నాగేశ్వరరావు రెవెన్యూ అధికారి, కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వైన్స్ షాప్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ భారీ ధర్నా..





**మేకార్తి దినపత్రిక నవంబర్ 8**

సత్యనారాయణ కాలనీలో వైన్స్ నెలకొల్పడం కోసం చేస్తున్న అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. శుక్రవారం సత్యనారాయణ కాలనీ లో వైన్స్ ఏర్పాటు తక్షణమే విరమించుకోవాలని కోరుచూ స్థానిక కాలనీవాసుల మహిళలు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ బిజెపి ఎమ్మెల్యే కాండేట్ సుదర్శన్ రెడ్డి, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి అధ్యక్షులు కొండబోయిన నాగరాజు, సత్యనారాయణ కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, కిషోర్, రవీందర్ రెడ్డి, చిరంజీవి,పుండరీకం, నాగరాజు,రెడ్యా నాయక్, వెంకటేశ్వరరావు, సురేందర్ రెడ్డి, జంగారెడ్డి, నరేష్ లతోపాటు కాలనీల మహిళలు ధర్నాలో పాల్గొన్నారు. నూతనంగా వైన్స్ ఏర్పాటు కోసం అక్రమ నిర్మాణం ఇలానే కొనసాగితే రేపటి నుంచి అక్కడ టెంట్ వేసుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నాలో సుమారు 400 కుటుంబాలు సత్యనారాయణ కాలనీలో ప్రతి ఒక్కరు ఇక్కడే కూర్చుంటామని మహిళలు తెలుపుతూ ఈ అక్రమ వైన్స్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

